విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 30 డిసెంబర్ 2023 8పేజీలు

జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి: జెసి

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళికతో కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా సంయుక్త కలెక్టర్ వారి ఆధ్వర్యంలో జెసి సమావేశ మందిరం నందు జిల్లా రహదారి భద్రతా సమీక్ష సమావేశము నిర్వహించగా సంబంధిత అధికారులు హాజరయ్యారు . సమావేశము నందు తిరుపతి జిల్లాలో జరిగిన ప్రమాదాలకు గల కారణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రాజెక్టు డైరెక్టర్, నేషనల్ హైవే వారు తిరుపతి బైపాస్ నందు ప్రమాదములు నివారించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. అత్యవసరముగా ఆగిపోయిన వాహనములను వెంటనే తొలగించుటకు తగు చర్యలను తీసుకోవాలని, డ్రైవరు విశ్రాంతి తీసుకొనుటకు స్థలాన్ని గుర్తించి వాటి నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలసినదిగా ఆదేశించారు. పోలీస్ శాఖ వారు హిట్ అండ్ రన్ కేసుల పై వెంటనే సమాచారము యివ్వాలని మరియు తిరుపతి బైపాస్ జంక్షన్ లో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు . బర్డ్ ఆసుపత్రిని " స్టేట్ ఆర్ట్ ఆఫ్ ఎక్సలెన్స్ హాస్పిటల్ "గా ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. ఆర్ - బి మరియు పంచాయత్ రాజ్ వారిని ప్రమాదాల నివారణ కై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్. ఐ . సి వారికి ఐ రాడ్ వెబ్సైట్ పై శిక్షణ మరియు ఇ - చలాన్ మొడ్యూల్ అమలుపై చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. కేంద్ర గుడ్ సమారిటన్ స్కీంపై ప్రజల్లో

2లో

నగరి బరిలో మళ్ళీ రోజమ్మ

చెల్లెమ్మకు మళ్ళీ అవకాశమిచ్చిన జగన్న

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అభ్యర్థిగా బర్లోకి దిగుతున్న ఆర్కే రోజా వైసిపి వారియర్ గా, జగనన్నకు నమ్మకస్తురాలుగా, ఫైర్ బ్రాండ్ గా తనదైన శైలిలో పార్టీ తరపున పోరాడుతూనే... నగరి నియోజకవర్గ ప్రజల్లో అత్యంత ఆప్తురాలుగా మెలుగుతూ, వారితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకొన్నారు అందరికీ అందుబాటులో ఉంటూ.. అందరి మన్ననలు పొందుతూ వస్తున్న రోజమ్మపై పనికట్టుకొని పైస్థాయిలో ఎంతమంది ఎన్ని పితూరీలు చెప్పినా.. ప్రతిపక్షాలు ఎంత దుష్ప్రచారం చేయడానికి ప్రయత్నించినా.. జనం నుంచి ఆమెను వేరుచేయలేకపోయారు కార్యకర్తలని నాయకులుగా తయారుచేయడమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలందరికీ ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండాలనే ఆమె పాలసీ ఫలించింది! ప్రజలకు పార్టీ చేరువైంది! అపోహలు ఆవిరైంది! ఆమె జనం గుండెల్లో కొలువైంది అదే.. జనంలో ఆమెపట్ల ప్రేమను, అభిమానాన్ని మరింత పెంచింది! ఆమే.. మాకు నాయకురాలుగా ఉండాలనే దృఢసంకల్పాన్ని బలంగా నాటింది! ఆ సౌండ్ కి రీసౌండే. ఈరోజు రోజమ్మకు అండగా నిలిచింది ఇదే ఊపుతో మళ్ళీ నగరి ఎమ్మెల్యేగా రోజమ్మ గెలవడం ఖాయం! హాట్రిక్ సాధించి చరిత్ర సృష్టించడం ఖాయం ఆశావహులు అంటున్నారు.

సామాన్య భక్తులకే ప్రాధాన్యత : చైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి : దేశవ్యాప్తంగా మరిన్ని విశ్రాంతి గృహాలను నిర్మించడం ద్వారా దేశవ్యాప్తంగా వచ్చే భక్తులకు సరసమైన వసతి కల్పించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది. శుక్రవారం ఉదయం టిటిడి చైర్మన్ శ్రీ భూమన కరుణాకర రెడ్డి పాత చౌల్ట్రీల (శ్రీగోవిందరాజస్వామి-2 మరియు శ్రీ కోదండ రామస్వామి-3) స్థానంలో ఎల్ అచ్యుతం మరియు శ్రీపథం విశ్రాంతి గృహాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టీటీడీ బోర్డు చీఫ్ మాట్లాడుతూ శ్రీవారి దర్శనం, అన్నప్రసాదం, వసతి గృహాల్లో సామాన్య భక్తుల సౌకర్యార్థం వృద్ధాప్య చౌర్యలను ఆధునీకరించేందుకు టీటీడీ ప్రాజెక్టులను ప్రారంభించిందన్నారు. 70 ఏళ్ల నాటి శ్రీ గోవిందరాజస్వామి రెండవ చౌల్ట్రీ 208 కోట్లు మరియు శ్రీ కోదండరామ స్వామి వారి 3వ చౌల్ట్రీ 209 కోట్లతో 8200 మంది భక్తులు (ఒక్కొక్కరు 4100) మరియు 200కి పైగా కార్ల పార్కింగ్ కోసం ఏర్పాటు చేశారు. ఒక్కో బ్లాక్ లో ఎనిమిది అంతస్తుల భవనం, మొత్తం 7.04 లక్షల ఎస్ఎఫ్టి విస్తీర్ణం, రిసెప్షన్, ఎస్ఎండి కౌంటర్లు, పురుషులు మరియు మహిళలకు టాయిలెట్లు, రెండు రెస్టారెంట్లు, శ్రీవారి సేవకుల కోసం ఐదు హాళ్లు మరియు మొదటి అంతస్తులో స్టోర్ రూమ్ ఉంటాయి. రెండు, మూడు అంతస్తుల్లో అన్నప్రసాద మందిరాలు, 500 మంది భక్తుల కోసం 23 డార్మెటరీలు, సాధారణ మరుగుదొడ్లు ఉం టాయి. నాల్గవ అంతస్తు నుండి ఎనిమిదో అంతస్తు వరకు 8 కుటుంబ సూట్లు, 100 గదులు మొత్తం 540 గదులు మూడు సంవత్సరాలలో పూర్తి చేయబడతాయి. తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి, జెఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, ఇఇ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో

పాడైపోతున్న పౌష్టికాహారం...?!

- ప్రభుత్వ లక్ష్యం గాలికి..

విశాలాంధ్ర- వెదురుకుప్పం: అంగన్వాడీ కేంద్రాల్లో లబ్దిదారులకు అందాల్సిన పౌష్టికాహారం పాడైపోతున్న దుస్థితి. ఈనెల 12వ తేదీ నుంచి అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది, తమ న్యాయపరమైనటువంటి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే దిశగా నిరవధిక సమ్మె కొనసాగుతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో అంగన్వాడీల్లో లబ్దిదారులకు పౌష్టికాహారం సరఫరా కు అంతరాయం కలగకూడదని ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో సచివాలయం సిబ్బంది, వెలుగు సిబ్బందిని నియమించి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం లబ్దిదారులకు సజావుగా అందించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే వెదురుకుప్పం మండలంలో కొన్ని చోట్ల కోడి గుడ్లు, పలు చెడిపోయిన పరిస్థితి నెలకొంది .లబ్దిదారులు రాక కొన్ని అంగన్వాడి కేంద్రాలు బోసిపోతున్నాయి .అయితే ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సచివాల సిబ్బంది ఒకరు, వెలుగు సిబ్బంది ఒకరు, విధిగా అంగన్వాడి కేంద్రాలు తెరచి హాజరైన లబ్దిదారులకు అంగన్వాడి సేవలు అందించాల్సిన బాధ్యత ఉంది. అయితే కొన్నిచోట్ల సచివాలయం ఉద్యోగులు అంగన్వాడి కేంద్రాల యొక్క తాళాలు తమ వద్ద ఉంచుకొని నిర్దేశిత సమయంలో అంగన్వాడి కేంద్రాలు తెరవడం లేదని విమర్శలున్నాయి. దీంతో వెలుగు సిబ్బంది చేసేది లేక కొన్నిచోట్ల అంగన్వాడీ కేంద్రాలకు రాక తెరచుకోని పరిస్థితి ఏర్పడింది. కొన్ని కేంద్రాల్లో పౌష్టికాహారం చెడిపోతోందని ఐసిడిఎస్, వెలుగు అధికారులు కు స్థానికులు పిర్యాదు చేసారు. కాగా శుక్రవారం మండలంలోని ఎగువ గెరిగదొన, మర్రిమాకుల కండిగ, వేణుగో పాలపురం, మాంబేడు, తదితర అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, వెలుగు ఏపీఎం కవిత, పర్యవేక్షించారు .అంగన్వాడీలో పాడైపోయిన టువంటి పౌష్టికాహారాన్ని తొలగించారు. ఈ క్రమంలో సచివాలయ ఉద్యోగులకు అధికారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుందని స్థానికులు

2లో

టాస్క్ ఫోర్సు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాస్

విశాలాంధ్ర - తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు (ఆర్ఎస్ఎఎస్టిఎఫ్) ఎస్పీగా పి.శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కాకినాడ అదనపు ఎస్పీగా పని చేస్తూ టాస్క్ పోర్సు ఎస్పీగా పదోన్నతిపై విచ్చేశారు. ఎస్పీ మాట్లాడుతూ శేషాచలం అడవుల్లోని ఎర్రచందనం సంపదను స్మగ్లర్లు కొల్లగొట్టకుండా ఉండేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. టాస్క్ ఫోర్సు అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని ఎర్రచందనం కాపాడుతామని అన్నారు. కూంబింగ్ ఆపరేషన్లు పెంచి, సాంకేతికతను ఉపయోగించుకుంటామని తెలిపారు. ఇంటర్ స్టేట్ ఆపరేషన్లు, ఇతర శాఖల సహకారంతో సమర్థవంతంగా విధులు చేపడుతామని అన్నారు.

2లో

నూతన సంవత్సరానికి కైగల్ ముస్తాబు

పర్యాటకుల కోసం విస్తృత ఏర్పాట్లు - ఆకట్టుకొంటున్న కైగల్ వాటర్ పాల్స్ లోకేషన్స్

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి టూ వి.కోట మండలానికి వెళ్లే జాతీయ రహదారిలో కైగల్ జలపాతం కలదు. నూతన సంవత్సరం వస్తున్న తరుణంలో కైగల్ జలపాతం వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్న తరుణం చోటుచేసుకుంది. జనవరి 1వ తేదీ జలపాతాన్ని వీక్షించడానికి వచ్చే పర్యాటకులకు బహు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గతంలో వాహనాలు జలపాతం వద్దకు వెళ్లాలంటే రహదారి విస్తరణ సౌకర్యం అస్తవ్యస్తంగా ఉండేది, కానీ ఆ సమస్యను అధిక మించేందుకు వాహన వేలం దారులు చక్కదిద్దారు.

2లో

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి) అవగాహన కల్పించి అమలుకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కే. సీతారామి రెడ్డి, బి. నరసప్ప, డి.ఎస్.పీ. ట్రాఫిక్, తిరుపతి, ఆది నారాయణ, రవాణాశాఖ అధికారి, గూడూరు, వెంకటేశ్వర్లు పి.డి ఎన్.హెచ్.ఏ.ఐ, ఎన్.హెచ్ -17, సుధాకర రెడ్డి, జిల్లా ఆర్- బి అధికారి తిరుపతి, భాస్కర్ ఆర్.టి.సి, నాగరాజు. డి.ఇ.ఇ/ఎన్.హెచ్, సుదర్శన్ కుమార్, డిప్యూటి మేనేజర్, ఎన్.హెచ్.ఏ.ఐ నెల్లూరు, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.జి. రవి ప్రభు, మల్లికార్జున రావు, ప్రాజెక్ట్ మేనేజర్, ఎన్.హెచ్-7, రేణిగుంట నాయుడుపేట రోడ్ విజయ్ రాథోడ్, మేనేజర్, ఎన్.హెచ్-71. ఎన్.హెచ్.ఏ.ఐ, నరేష్ కుమార్, ఐ.రాడ్. మేనేజర్, తిరుపతి, కే.హనుమంతు నాయక్, ఎన్.హెచ్.ఏ.ఐ., ఎన్.హెచ్ -565 తదితరులు పాల్గొన్నారు.

పాడైపోతున్న పౌష్టికాహారం...?!

(మొదటి పేజీ తరువాయి)చెప్పారు. అయితే ఇదంతా సచివాలయ సిబ్బందికి, వెలుగు సిబ్బందికి మధ్య సమన్వయం లేక చాలాచోట్ల అంగన్వాడి కేంద్రం సజావుగా నిర్వహణ జరగడం లేదని విమర్శలు వచ్చిపడుతు న్నాయి.అంగన్వాడీ కేంద్రాలు తెరచుకోక పౌష్టికాహారం చెడిపోతున్న దుస్థితి ఏర్పడుతుందని విమర్శలు వెలువెత్తుతు న్నాయి. ఏది ఏమైనా పర్యవేక్షణ కొరవడి ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోవడంలేదని గ్రామీణ ప్రజల ఆరోపిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి సరైన పద్ధతుల్లో నిర్వహణ జరిగేటట్టు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

టాస్క్ ఫోర్సు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాస్

(మొదటి పేజీ తరువాయి)బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు, రిజర్వు ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు శ్రీనివాసులు, సురేష్ కుమార్, ఎసిఎఫ్ జే.శ్రీనివాస్ ఇంకా ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

కైగల్ ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)ఇప్పు డు వాహనాలు జలపాతం వద్దకే వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరంలో చిన్నారులు ఎంజాయ్ చేయడానికి ప్రభుత్వమే ఆట స్థలం ఏర్పాటు చేసి తగిన వస్తువులను సిద్ధం చేయడం జరిగింది. ఈ మధ్య కాలం కురిసిన అకాల వర్షానికి పడమటి జలాలు కైగల్ కు చేరుకొని లింగంపై జలాలు దర్శనం అద్భుతంగా నెలకొన్నది. చిత్తూరు జిల్లాలోనే పర్యాటక ప్రాంతంగా పేరుగాంచిన కైగల్ జలపాతం బాట పట్టి నెలకొన్న ప్రకృతి సౌందర్యాలను వీక్షించండి.

వైకాపాలో చేరిన టిడిపి సానుభూతిపరులు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం దామలచెరువు గ్రామపంచాయతీ పత్తిపాటి వారి పల్లి హరిజనవాడకు చెందిన 20 కుటుంబాల టిడిపి సానుభూతిపరులు శుక్రవారం సాయంత్రం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమం సందర్భంగా పత్తిపాటి వారి పల్లి హరిజనవాడలో మోహిత్ రెడ్డి పర్యటిస్తుండగా అదే గ్రామానికి చెందిన బాబు ప్రసాద్ ,అనిల్ కుమార్, శ్రీకాంత్, వెంకయ్య ,గోపాలయ్య, శివకుమార్ , భాను ప్రకాష్ , రమేష్ ,బండ్ల ప్రసాద్ , హరిబాబు ,అంకయ్య ,కవిత, భారతి , అనసూయ, బేబీ , రెడ్డమ్మ ,లావణ్య తదితరులు మోహిత్ రెడ్డి సమక్షంలో వైకాపాలోచేరారు. మోహిత్ రెడ్డి వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చెవిరెడ్డి కుటుంబం నాయకత్వం, జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పాలన, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై వైకాపా పార్టీలో చేరుతున్నట్లు వారు తెలియజేశారు. ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని మోహిత్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామలచెరువు ఎంపీటీసీ గౌతమి వినాయక, జ్యోతి ప్రసాద్ రెడ్డి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు మద్దతుగా ప్రజా సంఘాలు యూనియన్ మద్దతు

విశాలాంధ్ర - పలమనేరు : అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 18వ రోజు లుగా ర్యాలీలో ధర్నాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గిరిధర్ గుప్త,ఓబుల్ రాజు, సిపిఐ మద్దెల సుబ్రహ్మణ్యం, ఐ ఎఫ్ టి యు రాధా,వెంకటప్పు, రత్న, ప్రగతిశీల మునిరత్నంలు, ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్ టి యు,సమరశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, వి ఆర్ జ్యోతి,శాంతి, భారతి,సరస్వతి, వెంకటరత్న వారు మాట్లాడుతూ... 18 రోజులు నుండి పస్తులతో సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. అనంతరంవ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు వారు మాట్లాడుతూ...ప్రస్తుతం చేస్తున్న ప్రభుత్వం మేలుకొని తమ డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు మాత్రమే అడుగుతున్నాము తప్ప గొంతెమ్మ కోరికలు కోరలేదన్నారు. నాటి నుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిభారాలు మోపిన భరించుకొని ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేస్తున్నప్పటికీ తమ పైన కనికరం లేకపోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమ న్యాయమైన డిమాండ్ల కనీస వేతనం గ్రాట్యూటీ,మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా రిటైర్మెంట్ బెనిఫిట్ వర్కర్ కు 2 లక్షలు హెల్పర్ కు 1లక్ష రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సిఐటియు, ఐఎఫ్టియు, సమరశీల, నాలుగు మండలాల యూనియన్ నాయకులు, భారతి,అనసూయ, లత,ధనమ్మ,సుబ్బమ్మ సరస్వతి సుజాత, వెంకటరత్న,శకుంతల, నాగభూషణ,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి కోటపై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ నాయకుడా...?

- సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న యువ నాయకుడు బడి సుధా యాదవ్‌పై టిడిపి దృష్టి

- బడి సుధాయాదవ్‌కు అరుణమ్మ ఆశీస్సులు.

విశాలాంధ్ర - చంద్రగిరి: తెలుగుదేశం పార్టీలో రాజకీయ సమీకర ణాలు మారుతున్నాయి. చంద్రగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఇప్పటి వరకు పులివర్తి నాని ముమ్మరంగా తన ప్రచారాన్ని చేపడుతున్నారు. వారి కుటుంబ సభ్యులంతా ప్రచారం చేస్తున్నారు. అయితే టిడిపి అధి,నేత నారా చంద్రబాబు నాయుడు మనసులో వేరే ఆలోచన ఉన్నట్లుగా తెలుస్తోంది. నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ ఓట్లు ఉన్నాయి. బీసీ నాయకుల్ని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయిస్తే ఎలా ఉంటుందని ఆలోచనలో ఉన్నట్లుగా సమాచారం. గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు. అభ్యర్థులను ముందుగానే ప్రకటించి తన సుదీర్ఘ రాజకీయ అనుభ వాన్ని చాటుకుంటున్నాడు. అదే క్రమంలో చంద్రగిరి నియోజ కవర్గం లో సుమారు 3 లక్షల ఓట్లు ఉండగా అందులో, సుమారు 50% అనగా 1 లక్ష 35 వేల ఓట్లు బీసీ కుటుంబాలకు చెందినవి. అందుకే బీసీ నాయకున్ని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నట్లుగా సమాచారం. చంద్రగిరి నియోజకవర్గంలో బీసీలు అత్యధికంగా ఉన్నారు. దీంతో బీసీ కులంలో అంగ బలం ఆర్థిక బలంతో పాటు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న యువ నాయకుడు బడి సుధా యాదవ్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలిసింది. బడి సుధా యాదవ్ కు మాజీ మంత్రి గల్లా అరుణ్ కుమారి, ఎంపీ గల్లా జయదేవ్, ఎం.పి.రామ్మోహన్ రావు ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. ఇప్పటికే గల్లా కుటుంబం ఈ ఎన్నికల్లో పోటీ చేసే యోచనలో లేకపోగా, మా తరుపున బడి సుధా యాదవ్ కు చంద్రగిరి టికెట్ ఇవ్వాలని చంద్రబాబు ముందు డిమాండ్ చేసినట్లు గా సమాచారం. ఈ డిమాండ్ కు చంద్రబాబు సూచనప్రాయంగా అంగీకరించి నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీంతో బీసీల్లో ఆర్థిక బలం అంగ బలం ఉన్న పుదిపట్ల పంచాయతీ సర్పంచ్ బడి సుధా యాదవ్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గా ఎంపిక అవకాశాలు కనబడుతున్నాయి.

బైరెడ్డిపల్లిలో అయోధ్య అక్షతల వృద్ధి కార్యక్రమం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం శేషాద్రి స్వామి దేవాలయం నందు సమరసత సేవా ఫౌండేషన్ వారి ద్వారా హిందూ ధార్మిక సమ్మేళనం కార్యక్రమం జరుపబడినది, ఈ కార్యక్రమం లో ఆర్ఎస్ఎస్ కార్యక ర్తలు, ఎస్ ఎస్ ఎఫ్ కార్యకర్తలు మరియు దేవాలయ ధర్మకర్త తాదుల చేత అక్షం తలు వృద్ధి కార్యక్రమము జరగబ డినది. అయోధ్య నుంచి వచ్చిన ఈ అక్షింతలను బైరెడ్డిపల్లి మండలం నందు ప్రతి పంచాయతీకి చేరవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బంగారు పాళ్యం ఆశ్రమానికి సంబంధించిన కేశవానంద స్వామీజీ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్ ఎస్ ఎఫ్ సహ కన్వీనర్ ఆర్ఎన్ శ్రీరాం రెడ్డి బైరెడ్డిపల్లి ధనంజయ గౌడు అలియాస్ డాన్ పాల్గొనడం జరిగింది.

జోగివారిపల్లె దే గెలుపు

విశాలాంధ్ర -సదుం : సదుం మండలం లోని జోగివారి పల్లి పంచాయతీలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలు సర్పంచ్ అనిత కుమారి,సదుం మండల జేసీఎస్ ఇంచార్జ్ ప్రారంభించారు. చెరుకువారిపల్లి - జోగివారిపల్లి మధ్య జరిగిన పోటీలో జోగివారిపల్లి 43-10 తేడాతో గెలుపొందడం జరిగింది. కార్యక్రమంలో జోగ మునిరత్నం రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, ఎల్లారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, శివారెడ్డి, తేజరెడ్డి, చెరుకువారిపల్లి పంచాయతీ నాయకులు మునిరాజా, కామేశ్వర, సుబ్రహ్మణ్యం, పంచాయతీ సెక్రటరీలు విజయభాస్కర్, సుబ్రహ్మణ్యం, వెల్ఫేర్ అసిస్టెంట్ ముబారక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిరాజ్, వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఒక్కపనైనా జరిగిందా అనడం స్వభావం కాదు

---- మున్సిపల్ చైర్మన్ చైర్మన్ ----

విశాలాంధ్ర - వెంకటగిరి : వైసిపి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఒక పని అయినా జరిగిందా అని కొందరు కౌన్సిలర్లు విమర్శించడం సరికాదని వెంకటగిరి మున్సిపల్ చైర్మన్ నక్క భానుప్రియ కౌన్సిలర్లు కు సూచించారు ప్రభు త్వానికి ఆర్థిక లోటు ఉన్న ఎక్కడ సంక్షేమ పథకాలు ఆపకుండా మరోవైపు అభివృద్ధిపై దృష్టి సారించినప్పటికీ ఈ విధంగా అధికార పార్టీ కౌన్సిలర్లు విమర్శించడం సరి అయిన పద్ధతి కాదని అలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని తెలిపారు. ఏ ఒక్క పనైనా సక్రమంగా జరిగిందా అని విమర్శించిన 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య సర్వే నెంబర్ 317 లోని చెరువును చదును చేసి పార్కు ఏర్పాటు చేయడం జరిగితే 25 మంది కౌన్సిలర్లు గెలిచినందుకు ఏదో ఒక మంచి పని చేయాలని కౌన్సిల్ సమావేశంలో నిలదీశారు అంతేకాకుండా గత కౌన్సిల్ లో ప్రతి ఒక్కరూ చేసిన అభివృద్ధి గుర్తుండేలా సెంట్రల్ లైటింగ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లాంటివి చేశారని పట్టణంలో త్రిభువనికోడంలో ఉన్న ఒకటిన్నర ఎకరా ప్రభుత్వ స్థలంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని తెలిపారు ఐదో వార్డ్ కౌన్సిలర్ నారి శేఖర్ మాట్లాడుతూ ఆక్ర మణలు చేసే అక్రమ కట్టడాలపైలి ఎందుకు చర్యలు తీసుకో లేదు చర్యలు తీసుకోవాలని సూచించారు మూడో వార్డు కౌన్సిలర్ పొట్లెల ప్రభావతి మునిసిపాలిటీల్లో చెత్త అధ్వానంగా పేరుకుపోతుంది పేర్లు చెప్పకూడదు ఐదేళ్ల వద్దే పారిశుధ్యం వాటర్ బాటిల్ ను నేలపై విసిరేసి అన్ని వార్ల సమస్యలు చెప్పు కొని రా అంటూలి ఆగ్రహించిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఆది నారాయణనేసుదళితుడినిచిన్నచూపుతోవివక్షత చూపిస్తున్నారు.

బిసిలకు అండగ తెలుగుదేశం పార్టీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అనాదిగా అణచివేతకు గురవుతున్న వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రాధాన్యత కల్పించి, వారి పురోభివృద్ధికి బాటలు వేసి గడిచిన నలభై సంవత్సరాలుగా బిసి లకు అండగా నిలబడింది తెలుగుదేశం పార్టీయేనని తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం బుజ్జి కొనియా డారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమంలో ప్రకటించిన విధంగా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన వారికి అమలు చేయబోయే పథకాలు తెలుపుతూ ఈరోజు శ్రీకాళహస్తి పురపాలక సంఘం 52 వ బూత్ పరిధిలోని ఇందిరా నగర్, పూసల వీధి తదితర ప్రాంతాలలోని ప్రజలను కలిసి వివరించినట్లు యూనిట్ బాధ్యుడు నెమళ్ళూరు బుజ్జి పేర్కొన్నారు.కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగించే కొన్ని లక్షల మంది వెనుకబడిన వర్గాలకు గత నాలుగున్నర సంవత్సరాలుగా ఉపాధి అవకాశాలు లేకుండా చేసి, రాజకీయ వేధింపులకు గురిచేస్తూ వారి జీవితాలను నరక ప్రాయం చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి యొక్క ప్రజా కంటక పాలనకు ఘోరీ కట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి వర్గాలు కంకణబద్ధులై ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే బిసి వర్గాలపై కక్ష కట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జీవచ్ఛవాలుగా బతుకుతున్న బిసి వర్గాల జీవితాలలో చీకట్లను తొలిచే వెలిగే దీపం తమ చంద్రన్న అని తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాది పొకల గోపీ, బిసి వెల్ఫేర్ జేఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, తెలుగుదేశం పార్టీ ఇరవై రెండవ వార్డు కమిటీ అధ్యక్షుడు పూల శేఖర్, బిసి విభాగం నాయకులు శివ, సుబ్రమణ్యం, కిరీటి, మైనారిటీ విభాగం నాయకుడు షేక్ రియాజ్, నజీర్, మొఘల్ అహ్మద్, షేక్ మస్తాన్, తెలుగు మహిళలు సుధా, రేవతి, కమల, దేవిక తదితరులు పాల్గొన్నారు.

రామ మందిర అక్షింతలు పలు గ్రామాలకు అందజేత

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం నందు బౌండ్ వీధి బౌండ్ వీధి నందు వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ కోదండ రామాలయం నందు అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షంతలు పంపిణీ కార్యక్రమము నిర్వహించారు. భారతదేశం మొత్తం మీద ఈ పవిత్ర అక్షంతల పంపిణీ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అయోధ్య నుండి ఈ పవిత్ర అక్షింతలను రాష్ట్రాలకు, రాష్ట్రాల నుండి జిల్లాలకు జిల్లాల నుండి మండలాలకు, మండలాల నుంచి పంచాయతీలకు, పంచాయతీల నుండి గ్రామాలకు, గ్రామాల నుండి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి చేరువిధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. 2024 జనవరి 22వ తేదీన అయోధ్యనందు శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహింపబడును. ఈ సందర్భంగా 2024 జనవరి 22న ప్రతి ఒక్కరూ ఈ అక్షింతలను తమ తమ గృహములలో పూజలను ఆచరించి, ఆ పవిత్ర అక్షింతలను శిరస్సు పైన ధరించి మరికొన్ని అక్షింతలను భద్ర పరిచి, అన్ని శుభకార్యములకు ఈ అక్షంతలను ఉపయోగించే విధంగా చేయుటయే ప్రధాన లక్ష్యం. తద్వారా ప్రతి ఒక్కరు రామ కార్యం చేసిన వారు అవుతారు. కావున వీలైనంత ఎక్కువమందికి ఈ విషయాన్ని చేరవేసి శ్రీరాముని కృపకు పాత్రులు కాగలరని తెలియజేయుచున్నాము.ఈ కార్యక్రమమునకు బిజెపి మండల అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, పురుషోత్తం రాజు, రోహిత్, పాపయ్య, జయ చంద్ర రాజు, చంద్రశేఖర్ రాజు, %=ూా% కండ కార్యవాహ రోశయ్య మరియు ప్రత్యేకంగా శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులు శ్రీ లోకనాథరెడ్డి, శ్రీ భార్గవ్, శ్రీ శ్రీధర్, శ్రీమతి కృష్ణవేణి బాలకృష్ణారెడ్డి మరియు రామ భక్తులు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించిన దాతలకు, మిత్రులకు భక్తులకు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేసుకుంటూ, శ్రీ రామ కార్యంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రామ కృపకు పాత్రలు కాగలరని ప్రార్థిస్తూ. రామ మందిరం అక్షింతలను ఊరేగిస్తున్న దృశ్యం

సర్పంచ్ "కరుణ శ్రీ" కి అరుదైన అవకాశం

విశాలాంధ్ర - కార్వేటినగరం: జీడి నెల్లూరు నియోజకవర్గంలో కార్వేట ినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ కరుణిశ్రీ కంటిపులికి అరుదైన గౌరవం దక్కింది.ఆంధ్రప్రదేశ్ నుంచి పి హెచ్ ఆర్ డి ఐ, నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ లో షి ఇస్ ఎ చేంజ్ మేకర్ అనే ప్రోగ్రాం కింద శిక్షణకు ఎంపిక అయినట్లు శ్రీకాళహస్తి లోని ప్రభుత్వ ఈ టి సి సెంటర్. ఏవో శివశంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు,రాష్ట్రంలో ఆమెతో పాటు మరో ఇద్దరు సర్పంచులు ఇద్దరు వార్డ్ మెంబర్లు ఎంపిక అయ్యారు. మహిళల రాజకీయ ఎదుగుదల, మహిళా సాధికారతలో భాగంగా "సీజే చేంజ్ మేకర్గు" ట్రైనింగ్ ప్రోగ్రాంలో కోసం మూడు ప్రాంతాల నుంచి ముగ్గురు మహిళలు ఎంపికయ్యారు. అందులో భాగంగా విశాఖపట్నం గుంటూరు, చిత్తూరు జిల్లా నుంచి ముగ్గురు సర్పంచులను ఇద్దరు వార్డు మెంబర్లకు అవకాశం కల్పించారు. వీరికి ఢిల్లీలో శిక్షణ ఇస్తారు.

నిరసనలతో హోరెత్తిన చిత్తూరు

పలు సంఘాలు సంఘీభావం

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం శుక్రవారం నిరసనలతో హోరెత్తింది. అంగన్వాడి కార్యకర్తలు సమగ్ర శిక్ష ఉద్యోగులు న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరవధికంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా శుక్రవారం చిత్తూరు నగరంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు . ప్రభుత్వానికి వ్యతి రేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు . ఈ నిరసన కార్యక్రమాలకు మున్సిపల్ కార్మిక సంఘ నేతలు, ఏఐటీయూసీ, సిఐటియు, ఎస్టియు కార్మిక సంఘాలు సంఘీభావం తెలిపాయి. సందర్భంగా ఎస్టియు,సిఐటియు,ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం నేతలు గంటా మోహన్, దాసరి చంద్ర ,వాడగంగరాజు, రమాదేవి , గోపీనాథ్ లు మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా వర్కర్లు హెల్పర్లు సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి న్యాయమైన సమస్యల పరిష్కరించాలని తెలియజేసినప్పటికీ సమస్యలనును పరిష్కరించకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించినందువల్ల విధి లేని పరిస్థితిలో నిరవధికంగా సమ్మె చేయాల్సిన పరిస్థితి ప్రభుత్వమే కల్పించిందని దుయ్యబ్టారు. సమ్మె ఉధృతం చేయకముందే ప్రభుత్వం అంగన్వాడి సంఘాల రాష్ట్ర నాయకత్వాన్ని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకత్వాన్ని చర్చలకు ఆహ్వానించి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలను సమీకరించి మిలిటెంట్ ఉద్యమాలకు పిలుపునివ్వాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మణి, లతా రెడ్డి,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసు, జయశంకర్, సురేష్, వినాయక, ఈశ్వర్, శోభన్ బాబు, పరదేశి, వినోద్, సుబ్రహ్మణ్యం, సుగుణ, సుకన్య, సుభాషిని ,చిత్ర, బుల్లెమ్మ వినయకమ్మ, రవి , వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

నల్ల రిబ్బన్లతో అంగన్వాడీలు నిరసన

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కార్వేటినగరం వెదురుకుప్పం శ్రీ రంగరాజపురం మండలాలకు చెందిన కార్యకర్తలు, హెల్పర్లు వర్కర్లు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 18వ రోజు కళ్లకు రిబ్బన్లు కట్టి నిరసన వ్యక్తం చేశారు . తాము 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం గురించి పట్టించుకో వడంలేదని సిఐటియు ప్రధాన కార్యదర్శి మమత, ఏఐటియుసి కార్యదర్శి రాదమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెలు కోసం నిరసన తీస్తున్న ప్రభుత్వం జీతం పెంచమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో ఇచ్చిన ఆమెని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పి, ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు. తమ

ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం,పాండూరు సచివాలయం పరిధిలోని, బీసీ కాలనీ(ముత్తరాశి పాలెం) నందు మండల వైవీపీ కన్వినర్ ఎన్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణంను చేపట్టారు. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నిధులతో 200 మీటర్లు పొడవు,10 లక్షలు రూపాయలు వెచ్చించి,ఎన్నో సంవత్సరాలనుండి ఎదురు చూస్తున్న సీసీ రోడ్డు వేసి పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా పాండూరు బీసీ కాలనీ వాసులు,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,తిరుపతి ఎంపీ ఎం గురుమూర్తి,స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు,స్థానిక, మండల నాయకులకు,ధన్యవాదములు తెలిపారు.

పార్టీ విజయానికి కార్యకర్తలు

సైనికుడిలా పనిచేయాలి

విశ్వసనీయతకు మరోసారి అవకాశం:ఎంపీపీ లతబాలాజీ

విశాలాంధ్ర - కార్వేటినగరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలుం అభిమాను, ప్రజా ప్రతినిధులు సైనికుడిలా పనిచేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆరణంలో కార్యకర్తలు, నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలన్నారు. నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా సీ.ఎం జగనన్నకు దత్తకు ఇచ్చి మరో పులివెందలగా తీర్చిదిద్దిన ఘనత ఒక్క నారాయణస్వామికే దక్కుతుందన్నారు. విశ్వనీయతకు మారు పేరు నారాయణస్వామికి మరోసారి పట్టం కట్టాలని ప్రజలమి కోరారు. అనంతరం మండల శేఖర్ రాజు మాట్లాడుతూ మండల ంలో అభివృద్ధి జరగలేదనే వారు డిబేట్కు సిద్ధమా అన్నారు. ఎవ్వరు ఎన్నిజిమ్మిక్కులు చేసినా 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నారాయణస్వామిని గెలిపించి మరోసారి రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా చూడాలనే ఆకాంక్షతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు తమ ఉనికి కోసం అమలు చేసే హామీలను నమ్మి మోసపోకూడదని, ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసే వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి పట్టం కద్దడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్ల దనంజయవర్మ, సుందర్రా రాజ్, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి,జేసీఎస్ కన్వీనర్ పురంధర్, గోపినాథ్, పట్టాభిరెడ్డి, సింగిలిండో అధ్యక్షుడు లోకనాధరెడ్డి, ఎంపీటీసీ మురగయ్య. ఉప సర్పంచ్ శేషాద్రి, అమీద్, లోకనాధనాయుడు, మురళీ, దొరబాబు, రవిరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న

జీతాలు చెల్లించాలి

----- గ్రీన్ అంబాసిడర్ల ధర్నా -----

విశాలాంధ్ర -చిత్తూరు : పంచాయతీల లోపనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ లో ఉన్న జీతాలను ఇవ్వాలని గ్రీన్ అంబాసిడర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఐఎఫ్టియుజిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ డిమాండ్ చేశారు . పెండింగ్ జీతాలు ఇవ్వాలని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం చిత్తూరు జిల్లా పంచాయతీ ఆఫీసర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐదు సంవత్సరాల క్రితం అట్టహాసంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారని ఈ స్కీము చాలా మంచిదైనప్పటికీ స్కీములో నిర్వహణ కొరవడిందని కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసినప్పటికీ వాళ్లకి రావాల్సిన జీతాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు .16 నెలల జీతం పెండింగ్ పెడితే వారి కుటుంబాలు ఎలా పోషించుకోవాలని వాళ్ళు ఎలా తినాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల చదివించుకోవాలన్నా డబ్బులు అవసరమని వారి జీవితాలతో పాటు పిల్లల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకోవడం సరికాదని వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని సురేంద్రనాథ్ డిమాండ్ చేశారు. గ్రామాలలో మురికి కాలువల శుభ్రం చేస్తూ వీధులు శుభ్రం చేస్తూ ప్రజలకు అంటూ వ్యాధులు రానివ్వకుండా వారి ఆరోగ్యాన్ని సంరక్షించే గ్రీన్ అంబాసిడర్లను నిర్లక్ష్యంగా చూడడం తగదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పదివేల రూపాయలు జీతం ఇస్తామని జీవో కూడా ఇచ్చారని అయితే ఆ జీవో అమలు చేయాలని అనేకసార్లు కార్యక్రమాలు చేసినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు .వెంటనే జీవో ప్రకారం 11 వేల రూపాయలు ఇవ్వాలని కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలకు పెంచాలని సురేంద్రనాథ్ డిమాండ్ చేసారు. అలాగే ప్రతి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కూడా అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్లకు కూడా గుర్తింపు కార్డులు ఉన్నాయని గ్రీన్ అంబాసిడర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ డిపిఓ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సర్క్యులర్ కూడా పంపినప్పటికీ ఎంపీడీవోలు గుర్తింపు కార్డు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని ఇస్తాములే చూస్తాములే అంటూ దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారని వారి పైన చర్యలు తీసుకొని గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిపిఓ ని కోరారు. అలాగే అవసరమైనటువంటి చెత్త తీయడానికి ఉపయోగించినటువంటి సామాగ్రిని ఇవ్వాలని అవి లేకుండా పనిచేయడం కుదరదని తగు చర్యలు తీసుకోవాలన్నారు అలాగే చెత్త తీసుకొని వెళ్లేటువంటి బండ్లు ఆటో రిక్షా రిక్షా రిపేర్లు ఉన్నాయని రిపేర్లు చేయించి ఇవ్వాలని ఆయన కోరారు. వెంటనే సమస్య పరిష్కరించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతిలక్ష్మీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది డిపిఓ గారు స్పందిస్తూ సానుకూలంగా వచ్చే బడ్జెట్లో జీతాలు పెట్టిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జయచంద్ర మునిరత్నం వెంకటరత్నం మార్కొండయ్య విజయ్ కుమార్ సుబ్రహ్మణ్యం గోవిందయ్య నాగేష్ రాజేంద్ర నాగయ్యఅమృతమ్మ లతా చంద్రమ్మ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం:పదోతరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లితే ఉత్తమ పలితాలు సాధ్యమని ఏఎస్ డబ్ల్యూవొ డీ.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం నగరి సహాయ సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న వసతిగృహాల పదోతరగతి విద్యార్థులకు శ్రీలక్ష్మీనరిసింహా పాఠశాలలో పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాదించేందుకు పట్టు, దల పాటు ప్రణాళిక ఎంతో అవసరమని చెప్పారు. అదే విధంగా విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉన్నసమయాన్ని వృదా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా సామగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సైకాలిజిస్టు హరిబాబు, వార్డన్లు వాసు, బాబు, లక్ష్మీనరసింహా కరెస్పాండెంట్ ధనంజయరెడ్డి, దిలీప్, కొషోర్, విద్యార్థులకు పరీక్షా సామగ్రిని వితరణ చేస్తున్న ఏఎస్ డబ్ల్యూవొ శ్రీనివాసులు. పలువురు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమను ఆదుకోవాలి

- చిత్తూరు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ :రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు నేపథ్యంలో నగరి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గాలి భానుప్రకాష్ సూచనల మేరకు మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన "చేనేత ముఖ్యులఆత్మీయసమావేశమునకు" ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రతినిధిగా చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య హాజరుకావడం జరిగింది.ఈ సమావేశంలో గంజి మాధవయ్య మాట్లాడుతూ చేనేత పరిశ్రమ ప్రస్తుతం బాగా దెబ్బ తినిందని, తిరిగి చేనేత పరిశ్రమ గాడిన పడాలన్నా.. పురోభివృద్ధి చెందాలన్నా.. మరింత మందిఈరంగంలోనిలదొక్కు కోవాల న్నా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై విధిస్తున్న 5%జీఎస్టీని రద్దు చేయించడం కానీ లేదా రాష్ట్ర ప్రభుత్వం భరించడం కానీ చేయాలన్నారు పవర్లూమ్ ద్వారా తయారయ్యే చేనేతల ఉత్పత్తులను నియంత్రించడం ద్వారా చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయవచ్చునని పేర్కొన్నారు.కొత్తగా చేనేత పరిశ్రమలోకి వచ్చే వారికి శిక్షణా సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు చేనేత పరిశ్రమకుకావల సినముడిసరుకును ప్రభుత్వం రాయితీ ధరలతో ఇప్పించాలని కోరారు. 50సంవత్సరాలకు ఇస్తున్న చేనేత పెన్షన్లను సరళతరం చేయాలని సూచించారు ప్రతి చేనేత కుటుంబానికి ప్రభుత్వ నిధులతో సొంత ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. ప్రతి చేనేత కార్మికుడికి ఆరోగ్య భద్రత కల్పిం చాలన్నారు ఒక రైతు మరణిస్తే ఏ విధంగా ప్రభుత్వం ఆదుకుంటుందో అదే విధంగా ఒక చేనేత కార్మికుడు మరణించినా కొంత ఎక్కువ మొత్తం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలన్నారు నగరి పుత్తూరు లలో పర్యటించినప్పుడు నారా చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేష్ హామీ ఇచ్చిన విధంగా పవర్లూమ్ కార్మికులకు 500యూనిట్ల ఉచిత విద్యుత్ ను అమలు చేయాలని కోరారు పై అంశాలను టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

పెద్దిరెడ్డిపై విమర్శలు తగదు

విశాలాంధ్ర - చౌడేపల్లి : రామచంద్రా యాదవ్ మొదట వార్డుమెంబర్ గా గెలవలేని వ్యక్తి మంత్రిని విమర్శించడమా ?నీదగ్గర వేలకోట్లు ఉండవచ్చును.ఐతే నువ్వు ఎలా సంపాదించావో ప్రజలకు చెప్పు,అంతేగాని ప్రాజెక్టులలో అవినీతి జరిగిందని,పెద్దిరెడ్డి పిరికి పంద అని అన్నావనుకో నోరు జాగ్రత్త నీ స్థాయికి మించి మాట్లాడుతున్నావ్! ,మేము గత కొన్ని సంవత్సరాల నుండి కాంట్రాక్టర్లుగా ఉన్నాము.టెండర్ ద్వారా మాకు ప్రాజెక్టులు వచ్చాయి.అంతేగాని నువ్వు ఎలా పడితే అలా మాట్లాడితే ఊరుకోం ,పుంగనూరు ప్రజలే నీకు బుద్ధిచెప్తారు జాగ్రత్త అంటూ నేడు చౌడేపల్లి కి విచ్చేసిన వై.కా.పా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు.ఈ కార్యక్ర లో యం.పి.పి గాజుల రామ్మూర్తి,జడ్పిటిసి దామోదర్ రాజు,వైస్ యం.పి.పి సుధాకర్ రెడ్డి,దృశ్యకళా డైరెక్టర్ .వై.కా.పా చౌడేపల్లి అధ్యక్షులు కూరపర్తి అంజిబాబు.సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రా రెడ్డి,ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ కళ్యాణ్ భరత్,ఎం.పి.టి.సి శ్రీరాములు,సోమల మల్లికార్జున రెడ్డి, ,సోషియల్ మీడియా కో-ఆర్డినేటర్ జయచంద్ర.వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్ పై విచారణ

విశాలాంధ్ర - చౌడేపల్లి : విశాలాంధ్ర దినపత్రిక లో వచ్చిన వీరు డ్రాపౌట్స్ కాదా? బాలకార్మికులను నిర్మూలించరా? అనే వార్తకు స్పందించిన మండల విద్యాశాఖ అధికారి కేశవ రెడ్డి ,చారాల సచివాలయ మహిళాపోలీసు మణిమాల, వెల్ఫేర్ అసిస్టెంట్ మనీషా డ్రాపౌట్స్ ఇండ్లవద్ద విచారణ చేశారు.వారు పాఠశాలకు వెళ్ళడానికి మక్కువ చూపడంలేదని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ఖచ్చితంగా 6 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల వరకు పాఠశాల విద్య అభ్యసించాలని ,కావున పిల్లలు ఖచ్చితంగా బడికి పంపాలని ,14 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ వయస్సు గల పిల్లలను పనికి పంపడం ,పనిలో పెట్టుకోవడం నేరమని అటువంటి వారి పైన చట్టం ద్వారా చర్యలుంటా యని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నాడు-నేడు,విద్యాదీవెన,వంటి పథకాల ద్వారా ఉచిత విద్య,యూనిఫాం, పాఠ్యపుస్తకాలు,నోటుపుస్తకాలు,మధ్యాహ్న బోజన సదుపాయం ,సాంకేతిక విద్య కొరకు ట్యాబులు కూడా ఇస్తుందని అటువంటప్పుడు మన బిడ్డలను మనం పాఠశాలకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల విద్యాశాఖ అధికారి కేశవ రెడ్డి వారికుటుంబ సభ్యులకు తెలిపారు.డ్రాపౌట్స్ కుటుంబ సభ్యులు కూడా తమ పిల్లలను పాఠశాలకు పంపిస్తామని హామి వచ్చిన అధికారులకు,ఉపాధ్యయులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో యం.ఈ.ఓ కేశవ రెడ్డి,సచివాలయ మహిళా కార్యదర్శి మణిమాల,వెల్ఫేర్ కార్యదర్శి అనీషా,ఉపాధ్యాయులు నారాయణ,సహాదేవ,సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

విశాలాంధ్ర - రామచంద్రపురం : మండలంలోని సి రామాపురం సమీపాన శ్రీ బ్రహ్మర్షి గురూజీ ఆశ్రమం కు ఎదురుగా ఉన్న వ్యవసాయ బావిలో యువకుని మృతదేహం కనిపించినట్లు సమాచారం తెలుసుకున్న ఎస్ ఐ గిరిబాబు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికలస్థానికులు ద్వారా బావిలోని మృతదేహాన్ని వెలికి తీసారు . ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు అనుమానాలుస్పదంగా ఉందని స్థానికులు అంటున్నారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీ సులు తెలిపారు.కావున మృతుడి వివరాలు తెలిస్తే గిరిబాబు 9440796731 తెలియజేయగలరని పోలీసులు కోరుతున్నారు.

మరుదు సోదరుల విగ్రహాల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో సమరయోధులు మరుదు పాండియర్ సోదరుల విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్ చెప్పారు. శుక్రవారం చిత్తూరులో స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసులు తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమరయోధులు మురుదు సోదరుల విగ్రహాలను చిత్తూరు నగరంలో ఏర్పాటు చేయాలన్నది మొదలియార్ ల చిరకాల కోరిక అని, ఈ మేరకు గత నెలలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి గని కలిసి మరుదు సహెూదరుల విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కోరగా దీనిపై వెంటనే స్పందించి కేవలం ఒక నెల రోజుల్లోనే విగ్రహ ఏర్పాటుకు చిత్తూరు నగరంలోని గంగినేని చెరువు వద్ద మరుదు పాండియర్ సహెూదరులు విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరంగా ఉంద అన్నారు. దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు చిత్తూరు నగర మేయర్ అముద చుడా చైర్మన్ పురుషోత్తం రెడ్డి చిత్తూరు జిల్లా కలెక్టర్ షన్మోహన్ మున్సిపల్ కమిషనర్ అరుణ గారికి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మొదలియార్ సంఘం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సుందర్, టౌన్ బ్యాంక్ చైర్మన్ రామ్ గణేష్, కార్పొరేటర్లు నవీన్, లక్ష్మణ , మురళి, అలీ, దాడి మున్నా, మొదలియార్ కమిటీ సభ్యులు గణేష్, ఉదయ, సంతోష్, జగన్, ప్రవీణ్, సంతోష్ లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో కూరగాయల సాగు చేయడం లాభదాయకం

విశాలాంధ్ర -పులిచెర్ల - కల్లూరు:- ప్రకృతి వ్యవసాయంతో కూరగాయలు సాగు చేయడం లాభదాయకమని ఎఫ్ పి ఓ సుశీల అన్నారు. పులిచెర్ల మండలం వెంకట దాసరి పల్లె లో మహిళ రైతు కుమారి తమ పొలంలో ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన కూరగాయల పంటను మహిళ మండలి సమైక్య ఎఫ్ బి ఓ లు శుక్రవారం పరిశీలించారు. పంటల సాగు విధానం విత్తనాల సేకరణ ప్రకృతి ఎరువుల వాడకం, ప్రకృతి మందులు పిచికారి, పంట దిగుబడి తదితర విషయాలపై మహిళ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎఫ్ పి ఓ మాట్లాడుతూ మహిళలు ప్రకృతి వ్యవసాయంతో లాభదాయకంగా సాగు చేయడం అభినందనీయమని ,ఈ విధానంతో ఆర్థికంగా ముందుకు పోవడానికి వీలవుతుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడును సాధించి నాణ్యమైన ఉత్పత్తితో మంచి ఆదాయం పొందవచ్చునని ఈ మేరకు మహిళ రైతులు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రమేష్, ముని చంద్ర, శ్రీదేవి, రామచంద్రయ్య, నాగరాజు, రెడ్డి వాణి, లతా తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : వైద్యాధికారి ఆధ్వర్యంలో పాతపేట కుప్పనపల్లి గ్రామం నందు లెప్రసికేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ లో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టి హెల్త్ ఎడ్యు కేటర్ సావిత్రి కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ స్పర్శ లేని దళసరి మచ్చలు శరీరంపై ఉన్నచో డాక్టర్ దగ్గర చూయించుకోవాలని బహుళ ఔషధ చికిత్స ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం నివారించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిరుపమ ఎర్రం రెడ్డి అరబ్ జాన్ అంబికా నాగవేణి బేబీ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నియమనిబంధనలు పాటించాలి

- ఎస్సై రమేష్ బాబు

విశాలాంధ్ర- వెదురు కుప్పం: ఆటో డ్రైవర్లు నియమనిబంధనలు పాటించాలని ఎస్సై రమేష్ బాబు కోరారు.శుక్రవారం స్థానిక పోలీ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్ల కు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండాలని, ఆటో నడిపేటప్పుడు పరిమిత ప్రయాణి కులను ఎక్కించుకోవాలని అన్నారు.మండలంలోని పచ్చికాపల్లం, చవటగుంట,డే దేవలంపేట తదితర ప్రాంతాల్లో రోడ్డుకు అడ్డదిడ్డంగా ఆటోలు నిలిపి ఆర్టీసీ ప్రయాణికులకు,ఇతర వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించకూడదని చెప్పారు.ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలి ఎంప్లాయిస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - వెంకటగిరి : పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వెంకటగిరి, తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీలు ప్రముఖ ప్రధమ పౌరురాలు వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియ చే మరియు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నక్కా వెంకటేశ్వర్ రావు చేతుల మీదుగా డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారుఈ కార్యక్రమంలో భాగంగా పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీరామ నాగేశ్వరరావు ,మహిళా విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీమతి బడిమల సునీతచొప్ప సుబ్రహ్మణ్యం, మాడ వేణు, భోగ చంద్రమౌళి, గొట్టిముక్కల రామచంద్రయ్య, మలవత్తు రమణయ్య,దొంతు వెంకట సుబ్బరా యుడు, పనసమూర్తివెంకటశివ,చింతగింజలరాకేష్,ఉక్కడాలశ్యామ్,పురుషోత్తం వెంకటేశ్వర్లు, పొట్ట బాలాజీ తదితరులు పాల్గొని తమఐక్యతను తెలియజేసి సంఘఅభివృద్ధికి కృషి చేస్తామని హర్షం వ్యక్తం చేశారు.

అంగన్వాడిల సమ్మెకు ఏఐటియుసి సంఘీభావం

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట మండలంలో అంగన్వాడీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శుక్రవారం ఏఐటియుసి మండల కార్యదర్శి కార్తిక్ మరియు నాయకులు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా కార్తిక్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల సమ్మెను ప్రారంభం చేసి 18 రోజులు కావస్తున్న సమ్మె పరిష్కారం దిశగా కాకుండా సమ్మెను విచ్ఛిన్నం చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇది ప్రభుత్వానికి మంచిది కాదని అంగన్వాడీ కార్మికులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అమలు చేయలేని పక్షంలో ఖచ్చితంగా జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు. అంగన్వాడీ కారిృకులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాడుతున్నారని వారికి ఏఐటియుసి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అంగన్వాడి కార్మికులు కూడా సమ్మెను మరింత ఉధృతం చేసి ఉద్యమంగా పోరాటం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రజాక్, సెల్వా గోవిందు,చంద్రకళ,భాను,హరి,తరుణ్,వేలుతదితరులుపాల్గొన్నారు.

సమ్మె పరిష్కారానికి

సిఎం జోక్యం చేసుకోవాలి

రేపు మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: వైఎస్ .మని

విశాలాంధ్ర – తిరుపతి: అంగన్వాడి కార్మికుల సమ్మె 18వ రోజుకు చేరుకోండి అంగన్వాడీ కార్మికుల సమ్మె శిబిరం వద్దకు నాయకులు వెళ్లి సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ శ్రీ కాళహస్తి నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి వైఎస్ మని మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికుల సమ్మె 18 వ రోజుకు చేరుకుంది ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నాలుగుసార్లు చర్చల పేరుతో పిలిచి అవమానపరిచి పంపడం జరిగింది.జీతాలు పెంపు, గ్రాట్యుటీ విషయం చేర్చాలని ఈ రెండు పరిష్కారం కాకుండా సమ్మె విరమణ జరగదని మూడు యూనియన్లు తేల్చి ప్రభుత్వానికి చెప్పడం జరిగింది అయినా ప్రభుత్వం చర్చల పేరుతో ప్రకటనల పేరుతో ప్రజలని అంగన్వాడీ ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలని ప్రభుత్వం చూస్తోందని దీనికి అంగన్వాడీ వర్కర్లు మోసపోరని ప్రజలు అంతకుమించి మోసపోరని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అలాంటి పరిస్థితి రాకుండా చూసుకో వలసిన బాధ్యత జగన్మోహన్ రెడ్డి పై ఉంది అని ఆయన అన్నారు అలాగే రేపటి రోజు తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటిని పుత్తూరు వద్ద నారాయణ స్వామి గారు నగిరిలో రోజా ఇండ్ల ముట్టడి కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారుఇంకా నాయకులుమాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరుకున్న కోరికల్ని తీర్చాలని గతంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో అన్ని సంఘులు కలిసి పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామని వారు హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సిఐటియు ఐ ఎఫ్ టి యు నాయకులు రోడ్ల గోపి మోహన్ రెడ్డి మురళి తదితర నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి 16 లక్షలు మంజూరు

విశాలాంధ్ర– సత్యవేడు: సత్యవేడు జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల అభివృద్ధికి 16 లక్షల 58 వేల రూపాయలు మంజూరైనట్టు జిల్లా సమగ్ర శిక్ష ఏఎంఓ శివశంకరయ్య పేర్కొన్నారు.శుక్రవారం ఆయన ఏఎల్ఎస్ శ్రీధర్,స్థానిక ఎంఈఓ రవితో కలిసి బాలుర గురుకుల పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఏఎంఓ శివ శంకరయ్య మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో కెమిస్ట్రీ ల్యాబ్ ఏర్పాటు కోసం 15 లక్షల 58 వేల రూపాయలు,క్రీడా ఆటస్థలం అభివృద్ధికి ఒక లక్ష రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు.దీనిపై గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు శ్రీనివాసులుతో చర్చించారు. తదనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్లము,సోషల్ సబ్జెక్టు సంబంధించిన ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు. బుచ్చినాయుడు కండ్రిగ,వరదయ్యపాలెం,సత్యవేడు మండలాలకు సంబంధించిన ఆంగ్లం,సోషల్ సబ్జెక్టులో 79 మందికి శిక్షణ ఇచ్చారు.సులువైన పద్ధతిలో విద్యార్థులకు ఎలా బోధించాలి? మెలకువలు తదితర అంశాలపై కోఆర్డినేటర్లు మహమ్మద్,మని మోహన్ ఉపాధ్యాయులకు వివరించారు. పైగా ఈ శిక్షణ తరగతులను పరిశీలించిన ఏఎంఓ శివ శంకరయ్య సాంఘిక,ఆంగ్లానికి సంబంధించిన సబ్జెక్టుపై పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఎంఈఓ2 ఉష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వెంటే మేమంతా

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర – చంద్రగిరి: మేమంతా సంక్షేమ సారథి జగనన్న వెంటే ఉంటామని, మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చూడటమే తమ లక్ష్యం అంటూ పల్లె జనం బహిరంగంగా ప్రకటించారు. చంద్రగిరి మండలం కొటాల పంచాయతీ పుల్లయ్య గారి పల్లి, బందార్లపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శుక్రవారం నిర్వహించారు. ప్రతి గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికిన మహిళలు తమ గ్రామానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ క్రమం తప్పకుండా వస్తున్నాయా లేదా అన్న ప్రశ్నకు వాలంటీర్లు బాగానే పనిచేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలతో అద్భుతమైన పాలన అందిస్తూ జన హృదయ నేతగా జగనన్న సుస్థిర స్థానం పొందారని అక్కడి ప్రజలు స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముందు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆయా గ్రామాల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆరు బయట, రచ్చబండలపై సేద తీరుతున్న వృద్ధులు, చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి బాగోగులు తెలుసుకోవడం పట్ల స్థానిక ప్రజల నుంచి హర్షిత్ రెడ్డికి విశేష స్పందన లభించింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి లబ్ధి దారులకు సంక్షేమ జాబితాను అందించారు. పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రతి గుమ్మంలో వివరిస్తూ అభివృద్ధి, సంక్షేమం యధా విధిగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అడగకనే అన్నీ ఇస్తున్నాం

- జగనన్న ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నాం

- గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీకి ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ :"కష్టం వస్తే అండగా నిలవడం.. అడగకుండానే అన్నీ ఇవ్వడం.. అడిగిన వెంటనే అభివృద్ధి పనులు చేయడం.. ఒక్క చెవిరెడ్డి కుటుంబానికే సాధ్యం.. ఏ నాయకుని నుంచి అయినా ఇంతకన్నా ఏమి కోరుతాం.. జగనన్న పాలనలో అందుతున్న సంక్షేమ పథకాలతో తాము ఎంతో సంతోషంగా వున్నాం.. మీ బిడ్డను మా ఇంటి బిడ్డగా ఆదరిస్తాం.." అంటూ ముండ్లపూడి పంచాయతీ వాసులు చెవిరెడ్డి లక్ష్మీ పట్ల తమ ఆత్మీయతను పంచుకున్నారు.తిరుపతి రూరల్ మండలం ముండ్లపూడి పంచాయతీలో చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి గడపలో హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు నుదుటన బొట్టు పెట్టి ఎంతో ఆప్యాయంగా పలకరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మోహిత్ రెడ్డిని ఆదరించాలని చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేసిన వెంటనే అయ్యో తప్పకుండా గెలిపిస్తామని, చెవిరెడ్డి చేసిన మేలును మరచిబోమని మాట ఇచ్చారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి సహకారంతో గ్రామంలో చేసిన అభివృద్ధి గురించి సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు తమ ఆనందాన్ని చెవిరెడ్డి లక్ష్మీతో పంచుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి పనులు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక్క జగనన్నకు మాత్రమే ఉందన్నారు. అంతకు ముందు గ్రామంలోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపకు వెళ్లి తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆదరించాలని కోరారు. గ్రామ శివార్లలో ఆమెకు గుమ్మడి కాయలతో దిష్టి తీసి తమ అభిమానం చాటుకున్నారు.

ఉద్యోగుల నిరవధిక సమ్మె (ఫోటో 11)

మూతబడిన ఎంఈఓ ఆఫీస్

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ :- మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం శుక్రవారం నాటికి గత పది రోజులుగా సమ్మెలో భాగంగా మూతపడింది. విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న 11మంది సర్వ శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మెలో పాల్గొనడంతో ఉద్యోగుల కేంద్రంలో విధులు స్తంభించిపోయాయి, సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మెలో భాగంగా 10వ రోజు చేరుకుంది తిరుపతిలో పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ ధర్నా చౌక్ వద్ద రకరకాల వినూత్న కార్యక్రమాలు సమ్మెలో పాల్గొన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులను డిమాండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వివిధ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను, గత ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేశారు రెగ్యులర్ చేస్తాననే వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో అన్ని విభాగాల ఉద్యో గులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలి,నెలల తరబడి వేతనాలు విడుదల చేయకుండా ప్రభుత్వం అన్యాయంగా వ్యవహ రిస్తోందన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రస్తుత పార్ట్‌టైమ్ విధానాన్ని రద్దుచేయాలని వారి డిమాండ్లతో సమ్మె లో పాల్గొన్నారు,వీరికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు, ప్రతిపక్ష నాయకులు వారికి మద్దతు తెలిపారు. సమ్మెలో బి ఎన్ కండ్రిగ సమగ్ర శిక్ష ఉద్యోగులు సుమారు 11 మంది సమ్మెలో ఉన్నారు, దీంతో మండలంలోని పాఠశాలల విద్యార్థుల డేటా నమోదు కాక స్తంభించిపోయినది. రాష్ట్ర ప్రభుత్వ వారి డిమాండ్లను పరిష్కరించి విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ప్రతి గుండెకు దగ్గరవుతూ సాగుతున్న డాక్టర్ మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర - వెంకటగిరి : పట్టణ పలకరింపు ప్రారంభించి ప్రజల కష్టాలు తీర్చేందుకు..ప్రజలకు భరోసా కల్పించేందుకు ముందుకు సాగుతున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ వెంకటగిరి టౌన్ ,20 వ వార్డు ఆరవపాలెం చింతగుంట లో మన డాక్టర్ మస్తాన్ పట్టణ పలకరింపు కార్యక్రమం నిర్వహించి కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులతో,నడుము నొప్పులతో బాధపడుతున్న వారిని చూసి ఉచిత మందులు ఇచ్చిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి వార్డు మొత్తం తిరిగి ప్రజలందరిని ఆప్యాయతంగా పలకరించి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని చంద్రన్న ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోని గ్రామ ప్రజలందరికీ క్షుణ్ణంగా వివరించారుమీ అందరికీ వెంకటగిరిలో ఎప్పుడు అందుబాటులో ఉంటాను.మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేరుగా నా కార్యాలయం దగ్గరికి రండి...సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారుమీరందరూ రానున్న ఎన్నికల్లో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసి వెంకటగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరేయాలని తెలియజేశారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు స్నేహితులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: పదోతరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లితే ఉత్తమ ఫలితాలు సాధ్యమని ఏఎస్ డబ్ల్యూవో డీ.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం నగరి సహాయ సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న వసతిగృహాల పదోతరగతి విద్యార్థులకు శ్రీలక్ష్మీనరసింహ పాఠశాలలో పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు పట్టు, దల పాటు ప్రణాళిక ఎంతో అవసరమని చెప్పారు. అదే విధంగా విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉన్నసమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

అనంతరం విద్యార్థులకు పరీక్షా సామగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టు హరిబాబు, వార్డన్లు వాసు, బాబు, లక్ష్మీనరసింహ కరెస్పాండెంట్ ధనంజయరెడ్డి, దిలీప్, కొషోర్, పలువురు పాల్గొన్నారు.

కోవిడ్ లక్షణాలపై అప్రమత్తంగా ఉండాలి

తప్పనిసరిగా మాస్క్ వాడాలి: జిల్లా ఇమ్యునిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు

విశాలాంధ్ర – కార్వేటినగరం: కోవిడ్ లక్షణాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. శుక్రవారం సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఆవరణంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో పల్సాక్సిమ్మటర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రవిరాజు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడినవారు, కిడ్నీ,షుగర్, బీపీ, ఆస్మ, ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న వారు కరోనా మహమ్మారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే పక్కరాష్ట్రాల్లో కరోనా కేసులు నమోదు అవుతూ మరణాలు జరుగుతున్నాయన్నారు. కరోనా లక్క్షణాలు జలుబు, దగ్గు, జ్వరం ఉన్న ప్రతి ఒక్కరూ మాసు తప్పనిసరిగా దరించాలని సూచించారు. వీటి వల్ల ఇతరలకు వ్యాపించకుండా ఉంటుందన్నారు. శుభకార్యాల్లో పాల్గొనే వారు మాస్క్ ధరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కరోనా– లక్షణాలు ఉన్న వారు వెంటనే ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రథమ చికిత్స చేసుకోవాలని తెలిపారు. మాస్కులు దరించిన వారు మాస్క్ ను చేతులతో తాకకుండా ఉండాలని, కరోనా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ఆస్పత్రులు ఆక్సిజన్లతో పాటు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అనంతరం ఆస్పత్రికి పల్సాక్సిమ్మటర్లను వితరణ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా రూ.25 లక్షలు విలువ జేసే పల్సాక్స్ మీటర్లను వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, మండల కన్వీనర్ శేఖర్రాజు, జేసీఎఎస్ కన్వీనర్ పురంధర్, కోఆప్షన్మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, శేషాద్రి. డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ గోపినాథ్, డాక్టర్ మురళీ, యూసాఫ్. పలువురు వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలకు

అంకురార్పణ

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి పట్టణంలో వెలసిన సత్యదేవత శ్రీ మూలాస్థానమ్మ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించటానికి శుక్రవారం అంకురార్పణ జరిగింది. ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి తిమ్మారెడ్డి ల ఆధ్వర్యంలో ప్రధాన పూజారి సూరి స్వామి నేతృత్వంలో పూజారులు ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించారు. జనవరి 14 నుండి ఉత్సవాలు ప్రారంభమై 18వ తేదీ వరకు ఐదు రోజులు నిర్వహించనున్న ఈ సంక్రాంతి ఉత్సవాలు కు ఎలాంటి అవరోధాలు జరగకుండా ఉండేలా పూజారులు పాలు పసుపు పంచితం కొబ్బరినీళ్ళతో ధ్వజస్తంభాన్ని శుద్ధిచేసి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. రాత్రి ధ్వజస్తంభంపై ద్వీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ చేసి సంక్రాంతి ఉత్సవాల చాటింపును ప్రారంభించారు. ఆలయ పునఃనిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో 2024 వ సంవత్సరంలో అమ్మవారి ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు ఉంటాయా లేదా అన్న ప్రజల సందేహాలను శుక్రవారం ఆలయ చైర్మన్, కార్యనిర్వాహణాధికారి నివృత్తి చేశారు. ఐదు రోజులు నిర్వహించే ఈ సంక్రాంతి ఉత్సవాలలో ప్రతిరోజు అమ్మవారు ఊరేగింపు ఉంటుందని జనవరి 16న రథోత్సవం కార్యక్రమం, జనవరి 17న అంగరంగ వైభవంగా కొండ చుట్టు తిరణాలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్, కార్యనిర్వాహణ అధికారి తెలిపారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు సరవేగంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదిగుప్పం రూపరామ్మూర్తి, చైర్మన్ కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. చంద్రగిరి కి చెందిన సున్నపు మునిరత్నం రెడ్డి దంపతులు శుక్రవారం అన్న ప్రసాద వితరణకు భాగస్వాములయ్యారు.

మార్పు కొరకు పులివర్తి నానికి ఓటు వేయండి

చంద్రగిరి పంచాయతీ అభివృద్ధికి సహకరించండి :పులివర్తి సుధా రెడ్డి



విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి మండలం, చంద్రగిరి పంచాయతీ, కొత్తపేట జమండ్ల వీధి వినాయక స్వామి గుడి నుండి శుక్రవారం మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని ప్రచారాన్ని పులివర్తి సుధా రెడ్డి ప్రారంభించారు. ముందుగా పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. సుధా రెడ్డి ఇంటి ఇంటికి వెళ్లి ఆత్మీయ పలకరింపుతో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాలతో కరపత్రాలు పంచుతూ సమస్యలను తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగారు. జగన్ రెడ్డి పాలనలో అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించి

వారం సెలవులు ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందామరై

విశాలాంధ్ర – తిరుపతి: ఆశా కార్మికుల సమస్యలను సానుకూలంగా మానవతా దృక్పథంతో ఈ ప్రభుత్వము సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నగరి ఎమ్మార్వో కార్యాలయం దగ్గర యూనియన్ నాయకులు పవిత్ర ఉషారాణి అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కోదండయ్య ఆశ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మరై పాల్గొని మాట్లాడుతూ వీళ్లకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. అనేక సందర్భాల్లో ఆశ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వము దృష్టికి, అధికారులు దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కరించడంలో పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆశాలకు లీవులు లేవు. 24 గంటలు పని చేస్తూ పని ఒత్తిడి భారంతో అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు గ్రామాల్లో ప్రజల్ని రక్షిస్తూ గర్భవతులను వారు డెలివరీ అయ్యేంతవరకు నిరంతరం వాళ్ళని పర్యవేక్షిస్తూ ఉన్న ప్రజలందరికీ వ్యాధుల పైన అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ అనేక సర్వేలు నిర్వహిస్తూ పని ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతన 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఇప్పటికైనా ఆశలకు పనిపారం తగ్గించి ప్రభుత్వం ఇచ్చిన 2 జి సెల్ ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదు. ఫైవ్ జి సెల్ ఫోన్లు ఇవ్వాలని, అదేవిధంగా ఆశాలకు నాణ్యమైన యూనిఫామ్ ఇచ్చి వారాంతపు సెలవులు ఇవ్వాలని మేటర్నిటీ లీవులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నరు. ప్రభుత్వం ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరిం చకపోతే దసలవారీగా ఉద్యమం చేపడుతామని డిమాండ్చేశారు . అనంతరం నగిరి ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ కార్మికుల సమ స్యలను జిల్లా డిఎంహెచ్ఓకి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై, ఏఐటీయూసీ పట్టణ నాయకులు నగోమి శేఖర్ విజయ్ కుమార్ఆశా వర్కర్స్ యూనియన్ నగరి నాయకులు హంస విజయలక్ష్మి మీనా నీరజ పవిత్ర గీత బిందు రాజి మాణిక్యమ్మ రూప నాయకులు పాల్గొన్నారు.

స్ఫటిక లింగానికి వైకుంఠ ఏకాదశి..?

శ్రీకాళహస్తి ఆలయంలో కలకలం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ నెల 23వ తేదీ శనివారం అందరూ తిరుమల క్షేత్రానికి వెళ్లడం లేదా స్థానికంగా ఉన్న వైష్ణవ క్షేత్రాలకు వెళ్లి స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకోవడం జరిగింది. అయితే ఎప్పుడూ ఏదో ఒక ప్రత్యేకతను చాటుకుంటున్న ఘనత వహించిన శ్రీకాళహస్తి దేవస్థా నం వారు మాత్రం మరో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆలస్యంగా సమాచారం అందింది. ఆలయ ధర్మకర్తల మండలి ము ఖ్యుడు ఒకరు, ఆలయ ఉన్నతాధికారి ఒకరు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక స్ఫటిక లింగాన్ని ఏర్పాటు చేసి అభిషేకాలు నిర్వహించినట్లు తెలిసింది. రెండేళ్ల క్రితం కరోనా సమయంలో నగరికి చెందిన భక్తులు మొక్కుబడి ఉండడంతో శివలింగం ఆలయంలో పెట్టి వెళ్లిన ందుకే అధికారులు నానా యాగీ చేశారు. ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ జరిపించింది. అయితే తూతూ మంత్రంగానే చర్యలు తీసుకోవడం జరిగింది. అటువంటిది ఆలయానికి సంబంధించిన బాధ్యత కలిగిన వారే స్ఫటిక లింగాన్ని ఏర్పాటు చేసి స్వామివారి సన్నిధిలో అభిషేకాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమో వారికే తెలియాలి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అందరూ గోవింద నామం జపిస్తుంటే బాధ్యత కలిగిన వారు మాత్రం బాధ్యత మరిచి శివ నామం జపించారు. అందులో తప్పులేదు. ఎందుకంటే శివాయ విష్ణురూపాయ, శివరూపాయ విష్ణవే అంటారు. ప్రత్యేకంగా ఒక సంచిలో శివలింగాన్ని తీసుకొచ్చి స్వామివారి గర్భగుడిలో పెట్టి అభిషేకం చేసినట్లుగా సమాచారం. ఎవరు చేయించారు..? ఎందుకు చేయించారు..? మరి ఎవరైనా కారణంగా ఉన్నారా..? ఈ అభిషేకంలో ఆంతర్యం ఏమిటి..? తర్వాత ఆ స్ఫటిక లింగం ఏమైంది అనే విషయాలు తెలియాల్సి ఉంది. సాధారణ క్యూలో కాకుండా వెళుతున్న వారిని ఆపి పేరు, ఊరు, సెల్ నెంబరు రాసుకుంటున్న పోలీసులు ఒక సంచిలో శివలింగాన్ని తీసుకెళ్తుంటే ఎందుకు గమనించలేదు. గమనించినా ఎందుకు ఆపలేదు. ఎవరైనా ముందస్తు సమాచారం ఇచ్చారా..? సీసీ టీవీ పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయి. ఎవరు పరిశీలిస్తారు..ఎప్పుడు పరిశోధిస్తారు...ఎవర్ని విచారిస్తారు.. ఎవరు ఎవరిపై చర్యలు తీసుకుంటారనేది ఆ ముక్కంటికైనా తెలుసో..? లేదో...? ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

అంగన్వాడీల సమ్మె ఓ చారిత్రాత్మకం

ఎర్ర జెండాలు అండగా ఉంటాయి : కందారపు మురళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె సుధీర్ఘమైనది. .చారిత్రత్మాకమైనది.. వారి పోరాటానికి ఎర్ర జెండాలు అండగా ఉంటాయని" సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కందారపు మురళి అన్నారు. శ్రీకాళహస్తి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఐఎఫ్టీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 18వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు కందారపు మురళి సంఘీభావం తెలిపి మాట్లాడారు. అంగన్వాడీల సమ్మె న్యాయమైనదని చెప్పారు. రోజుల తరబడి సమ్మె కొనసాగుతున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని... మహిళలను కష్ట పెడుతూ వేడుక చూస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శిని పంపి నామ మాత్రపు చర్చలు జరిపి మేము డబ్బులు ఇవ్వలేమని తెగేసి చెప్పడం జగన్ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఏపీలో ఎమ్మెల్యేల జీతం నెలకు రూ.3 లక్షలని... జీవితకాలం ప్రభుత్వాలకు ఊడిగం చేస్తున్న అంగన్వాడీలకు రూ.10 వేలే జీతమా అంటూ ప్రశ్నించారు. అంబానీ ఒక్క రోజు ఆదాయం రూ.116 కోట్లు, మరి అంగన్వాడీల ఒక్క రోజు కూలీ రూ.300 లేనా? ఇదెక్కడి న్యాయమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు గౌరవ వేతనం బదులు కనీసం వేతనమిచ్చేందుకు మాత్రం జగన్ ముందుకు రారని... ప్రజా సంపదను అంబానీ, ఆధానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు మాత్రం ఆరాటపడతారంటూ విమర్శించారు. సమ్మె 20వ రోజుకు చేరు కుంటున్నా కూడా అంగన్వాడిల్లో ఏమాత్రం అలుపు, సొలుపు లేదనీ, జగన్ అంతు చూసే వరకు నిద్రపోరని స్పష్టం చేశారు. అంగన్వాడీల ఆగ్రహ జ్వాలలు మరింత వ్యాప్తి చెందక ముందే ప్రభుత్వం దిగి వచ్చి వారి న్యాయపరమైన కోర్కెలను నెరవేర్చాల్సిం దేనంటూ డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ప్రసాదరావు, సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, రాజా, ఐఎఫ్టీయూ నాయకులు భారతి, సక్కుభాయమ్మ, స్వర్ణ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరం 11వ డివిజన్ చెన్నమగుడిపల్లిలోని ప్యూర్ గాస్పల్ చర్చ్ 18వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా చర్చి పాస్టర్ రమేష్ ప్రసాద్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి సతీమణి ఇందు ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఏటా చర్చి వార్షికోత్సవం రోజున పేదలకు వస్త్ర దానం చేయడం సంప్రదాయంగా జరుగుతోందన్నారు. ఏసుప్రభు కృపతో 2024 సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా నాయకురాలు లీనారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు జాషువ, ధనరాజ్, కెపి శ్రీధర్, నవీన్, మైకేల్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేకం

విశాలాంధ్ర-చౌడేపల్లి : కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు ఉదయాన్నే వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము అలంకరణ గావించారు అనంతరం రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో గంగమ్మకు రాహుకాల అభిషేకాన్ని లోక కళ్యాణార్థం నిర్వహించారు అనంతరం కల్పవల్లిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు శుక్రవారం రాహుకాల అభిషేకాన్ని పురస్కరించుకొని పుష్కరిణి వద్ద భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదం వినియోగం జరిగింది ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళి అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

విశాలాంధ్ర -పులివెందుల -కల్లూరు:- నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కల్లూరు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకలను అనుమతి లేనిదే బహిరంగ ప్రదేశాల్లో బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించరాదు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10:00 నుంచి వాహనాలు తనిఖీలు ఉంటాయని ఎవరైనా అతివేగం మద్యం సేవించి నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు. ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఇళ్లల్లో ఉత్సాహ భరిత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - వెంకటగిరి : 5 నెలల వేతనాలు మున్సిపల్ కార్మికులకు వెంటనే చెల్లించాలి అబద్దాల కమిషనర్ పై ప్రజా ప్రతినిధులు కౌన్సిల్ మీటింగ్ నందు స్పందించాలి ఉన్నత అధికారులు స్పందించాలి అంటే ఐదు నెలల నుంచి వేతనాలు ఇవ్వకుండా అబద్దాలతో వేతనాలు ఇచ్చేసేయమని ఏమి బాకీ లేదు అంటూ కమిషనర్ గారు అంటున్న విధానాలపై మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు ,కార్మిక నాయకులు అశోక్ రవి సురేష్ రాజేష్ నరేష్ కుమార్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపెన్షన్ల పంపిణీ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలం లోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,సర్పంచులకు.వెల్ఫేర్ అసిస్టెంట్లకు,,యం.పి.టి.సి లకు,కన్వీనర్లకు వాలంటీర్లకు కొత్త పెన్షన్లు మరియు కొత్తపెన్షన్ల పంపిణీ అవగాహన శిక్షణా కార్యక్రమం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం లో నిర్వహిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ తెలిపారు .అందులో భాగంగా దుర్గసముద్రం,ఏ.కొత్తకోట,చారాల,చౌడేపల్లి,గడ్డం వారిపల్లి,పరికి దొన గ్రామపంచాయతీలు రేపు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు కాటిపేరి,దిగువపల్లి,కాగతి, ఆమినిగుంట తదితర గ్రామాలలోని వాలంటీర్లు పాల్గొన్నారు.

దళిత గిరిజన సమస్యలపై ఆర్డీవో కి వినతి

విశాలాంధ్ర - వెంకటగిరి : దక్కిలి మండలంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి హాజరైన గూడూరు డివిజన్ ఆర్డీవో కిరణ్ కుమార్ ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు గద్దల మునెయ్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల దళిత గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వివరించారు ఆర్డీవో స్పందించి శాఖల వారీగా సమస్యలను ఆ శాఖకు పంపించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షులు కరిపం శ్రీనయ్య. ప్రధాన కార్యదర్శి ముత్యం చెంచుకృష్ణ మాల మహానాడు నాయకులు నన్నం మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతుల దుకాణాలు తొలగింపు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలో పాత బస్టాండ్ వద్దనుండి ప్రభుత్వ హాస్పిటల్ వరకు సంచారజాతుల వారు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసిన సంగతి విధితమే.కాగా సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు ఈ రోజు ఉదయం 5గం ల నుండి ఈ ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దుకాణాలను తొలగించి,సమాచార జాతుల వారిని ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయిస్తున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.డి ఎస్ పి రాజగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో నాయుడుపేట పోలీసులే కాకుండా సుళ్ళూరుపేట,గూడూరు, శ్రీహరికోట, శ్రీకాళహస్తి, దొరవారి సత్రం, ఓజిలి, పెళ్లకూరు, భారీ ఎత్తున సంఘటన స్థలానికి చేరుకున్నారు.

అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు డిమాండ్

విశాలాంధ్ర - చంద్రగిరి: శుక్రవారంతో చంద్రగిరి నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్తలు 18 రోజులు రిలే నిరాహార దీక్షలు చేరుకున్న సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 1,30,000 మంది అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు ఉన్నారని, వీరికి గతంలో జగన్మోహన్ రెడ్డి వేతనాలు పెంచి ఇస్తామని చెప్పడంతో ఇంతవరకు వేతనాలు పెంచకపోగా రోడ్లపైన అంగన్వాడి స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎమ్మెల్యేలు అందరికీ వేతనాలు పెంచుకుంటూ పోతూ వారికే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని దుయ్యబట్టారు. రేపటినుండి ఉద్యమాలు మరింత ఉధృతం చేసి ఈ రాష్ట్రాన్ని స్తంభం చేసే విధంగా చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీసుకుపోతామని, ఆరోజు జగన్మోహన్ రెడ్డి అధికారం ఉంటుందా, ఊడుతుందా అనేది అంగన్వాడీ కార్యకర్తల నిర్ధారణకు వస్తారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడిచి న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శివ,కేవై రాజా, ప్రమీల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు వస్తేనే అభివృద్ధి: కురుగొండ్ల

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో, 4వ వార్డు, కుమ్మరమిట్ట నందు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ రూపంలో లబ్దిదారులకు అందజేస్తూ, ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మరియు రేపు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి వారికి వివరిస్తున్న వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఇంచార్జివర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శ్రీరామదాసు గంగాధర్, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పులుకొల్లు రాజేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి బీరం రాజేశ్వర రావు, రాష్ట్ర యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పునుగోటి విశ్వనాధం, రాష్ట్ర సాధికార సమితి సభ్యులు తాండవ చంద్రారెడ్డి, పార్లమెంట్ సెల్ ప్రధాన కార్యదర్శులు కొల్లపూరి సుధాకర్, చిట్టెపు వెంకట చలపతి, నియోజకవర్గ అధ్యక్షుడు మంకు ఆనంద్, నియోజకవర్గ సెల్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మోమిది నరసింహులు, కె.చెంగరావు, సైదాపురం నాయకులు కాపా శ్రీనివాసులు నాయుడు, టౌన్ సెల్ అధ్యక్షులు మల్లారం బాబు, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, పట్టణ యువత అధ్యక్షులు సుబ్బయాదవ్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఇర్షాద్, నాయకులు షేక్ గౌస్, యువత నాయకులు శశి రెడ్డి, నూకల శివ, 9వ వార్డ్ ఇంచార్జీ దొడ్డి భాస్కర్ రెడ్డి, 8వ వార్డ్ ఇంచార్జీ మందా వెంకటరమణ, 7వ వార్డ్ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, 14 వార్డ్ బూత్ కన్వీనర్లు కలపాటి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీల ఆందోళన

విశాలాంధ్ర- సత్యవేడు: తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తల చేపట్టిన సమ్మె శుక్రవారంతో 18 వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు విన్నూతన ఆందోళన చేపట్టారు.సమస్యలు పరిష్కరించాలంటూ అంగనవాడి కార్యకర్తలు మోకాళ్లపై నిలబడి ఆందోళన చేశారు.ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి చంద్రబాబు,ఆశా వర్కర్లు వాణి,వల్లెమ్మ, రేఖ తదితరులు మద్దతు పలికి ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చంద్రబాబు మాట్లాడుతూ రెండు వారాలు పైగా అంగన్వాడి కార్యకర్తలు ఆందోళన చేస్తున్న అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరిని వీడనాడకపోతే ఆందోళనను విరమించే ప్రసక్తే లేదన్నారు.ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం స్పందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తల నాయకులు నిర్మల, శాంతి, ఇందిర, సుభాషిని ,రూాన్సీ, నాగరాజు,సుభాషిని,భారతి, మంజుల, దివ్య, గౌరీ, భువన, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వరం విద్యా దీవెన:జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - చిత్తూరు: పేద విద్యార్థుల కుటుంబాలలో వెలుగు నింపేందుకు ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి జగనన్న విద్యా దీవెన ద్వారా కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమంది పిల్లల చదువులకు అయ్యే పూర్తి ఫీజును రీయింబర్స్మెంట్ చేయడం జరుగుతున్నదని జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జూలై సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుండి కంప్యూటరులో బటన్ నొక్కి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా జిల్లా సచివాలయం నుండి వర్చువల్ విధానం లో వీక్షించేందుకు పాల్గొన్న జెడ్ పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎం పి ఎన్. రెడ్డెప్ప, జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్, చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ ఆముద జడ్పీ వైస్ చైర్ పర్సన్ రమ్య,రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బి.సురేష్, ప్రజా ప్రతినిధులు లతోపాటు. జిల్లా సాంఘిక, బిసి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు రాజ్యలక్ష్మి, రబ్బానీ భాష, మూర్తి సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మార్క్స్ నగర్‌కు వసతులు కల్పించండి:సిపిఐ

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : మండలం వేదాంతపురం పంచాయతీ మార్క్స్ నగర్ లో సుమారు 15 సంవత్సరాలుగా 75 కుటుంబాలు మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం వేదాంతపురం సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ నిరుపేదలు నివాసమున్న మార్క్స్ నగర్ అభివృద్ధికి నోచుకోకపోవడం దారుణమని రోడ్లు డ్రైనేజ్ కాలువలు మరుగుదొడ్లు లేక ప్రజలు అవస్థలు పడడం సరికాదని అధికారులను ప్రశ్నించారు.సిపిఐ నగర కార్యదర్శి జె.విశ్వనాథ్ మాట్లాడుతూ సిపిఐ పోరాట ఫలితంగా నిర్మించిన మార్క్స్ నగర్ లో సమస్యల సాధనకై అనేక సార్లు అర్జీలతో విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని అధికారులకు పేద ప్రజలపై కనికరం లేదని పోరాటాలే శరణ్యమని సమస్య పరిష్కరించకపోతే మరింత ఉద్యమం ఉధృతం చేస్తామని తక్షణమే వీరి సమస్యలను పరిష్కరించాలని కోరారు. జగనన్న ఇళ్ల పట్టాలకు ఇళ్ల స్థలాలు చూపించ చాలన్నారు.దీనితో గ్రామ సర్పంచ్ చెరుకుల జనార్దన్ యాదవ్, సచివాలయ సెక్రటరీ, గిరిధర్ రెడ్డి స్పందిస్తూ తప్పక మార్క్స్ నగర్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నదియా, నగర ప్రధాన కార్యదర్శి ఎన్.మంజుల, డిహెచ్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్య, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కె. పద్మానాభ రెడ్డి, ఆర్ బలరాం, శాఖ కార్యదర్శి కె.రామ్మూర్తి, నాగేశ్వరరావు, గోవిందరెడ్డి, కన్నెమ్మ, జయమ్మ, ఇంద్రాణి, సుబ్బమ్మ, ప్రియ, అఖిల, సావిత్రి, సబీరా, జరీనా, సుబ్బు, శంకర్ ఈశ్వరయ్య,

జగన్ పాలన కోరుకుంటున్న ప్రజలు: తుడా చైర్మన్

విశాలాంధ్ర - పాకాల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని మరలా జగనే ముఖ్య మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటు న్నారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పాకాల మండలం లోని దామల చెరువు గ్రామపంచాయతీ మో రవ పల్లి, కాకర్ల వారి పల్లి, మోర వపల్లి హరిజనవాడ, బండ కాడపల్లి ,పోలిశెట్టి వారి పల్లి ,పత్తి వాటి వారి పల్లి, పత్తిపాటి వారి పల్లి హరిజనవాడ, హై స్కూల్ గేటులలో మోహి త్ రెడ్డి గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్ లెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలన లో సంక్షేమ పథకాలు ప్రభుత్వ కార్యాల యా ల చుట్టూ తిరిగే అవ సరం లేకుండా కుల, మత ,రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామా ణికంగా ప్రతి గడపకు అందుతున్నాయన్నారు. జగన్ పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని , ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూస్తుంటే ఈ రాష్ట్రానికి మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా బలంగా కోరుకుంటున్నారన్నారు. తాను చంద్రగిరి శాసనసభ్యుడుగా గెలవడం ,జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఎంపీపీ లోకనాథం ఎంపీడీవో ప్రభాకర్, తహసిల్దార్ భాగ్యలక్ష్మి ,వైసిపి మండల కన్వీనర్ నరేష్ రెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు , వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

క్రీడా ప్రతిభను గుర్తించడానికే ఆడుదాం ఆంధ్ర

క్రీడల ప్రారంభోత్సవంలో సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: క్రీడాకారులలో క్రీడా ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్స హించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తిరుపతి జిల్లా సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి చెప్పారు.శుక్రవారం సత్యవేడు మండలం దాసుకుప్పం గ్రామంలో పంచాయతీ సెక్రటరీ రమణమూర్తి పర్యవేక్షణలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బాలా జీ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడా రంగాన్ని బలోపేతం చేయా లన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర వినూత్న క్రీడ పోటీలకు శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు.దశాబ్ద క్రితం గతంలో ప్రతి పాఠశాలలోనూ తరగతులు ముగిశాక సాయంత్రం వేళ గంటపాటు పిల్లలు క్రీడలు ఆడే వారన్నారు.అయితే రాను రాను విద్యార్థులు చదువుకే పరిమితం కావడం వల్ల క్రీడారంగం కనుమరు గయ్యే పరిస్థితి వచ్చింది అన్నారు.దీన్ని గమనించిన ప్రభుత్వం క్రీడలకు పూర్వపు వైభవం తేవడానికి క్రీడా పోటీలను వివిధ దశల్లో నిర్వహిస్తున్నామ న్నారు.తద్వారా క్రీడల్లో కూడా వారి ప్రతిభను చాటడానికి ఆడుదాం ఆంధ్ర వేదికగా మారిందన్నారు.దీనికి సంబంధించి ఇప్పటికే గ్రామవాలంటీర్ల ద్వారా పలువురు క్రీడాకారులను గుర్తించి రిజిస్టర్ చేసుకున్నట్టు ఆయన గుర్తు చేశారు.తదనంతరం క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు.కాగా దాసుకుప్పం సచివాలయ పరిధిలో కబడ్డీ,కోకో,వాలీబాల్,బ్యాట్మెంటన్,వంటి పోటీలు నిర్వహించారు.పోటీలలో 16 టీములు పాల్గొన్నటు పంచాయతీ సెక్రెటరీ రమణమూర్తి పేర్కొన్నారు.పిఈటిలు మురళి, అపర్ణాదేవి పర్యవేక్షణలో క్రీడా పోటీలు జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ శ్రీధర్,వెల్ఫేర్ అసిస్టెంట్ హారతి, మహిళా పోలీసు నిహారిక,ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమమాలిని, ఏఎన్ఎం ఝాన్సీ,పలువురు క్రీడాకారులు,గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల అడిషనల్ ఎస్పీగా శివరామిరెడ్డి

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల అడిషనల్ ఎస్పీగా ఎం.శివరామిరెడ్డి శు క్రవారం నియమితులయ్యారు. ప్రస్తుతం విశాఖ నార్త్ ఏసిపిగా పనిచేస్తున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ తిరుమల అడిషనల్ ఎస్పీగా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. కాగా శివరామిరెడ్డి గతంలో టీటీడీలో ఏవీఎస్ఓగా పనిచేశారు. అలాగే పోలీస్ విభాగంలో కీలకమైన ఎస్డిపిఓ గా కూడా పనిచేశారు.

పరంఫేవర్స్ రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నగరం రహదారుల నిర్మాణంలో నూతన టెక్నాలజితో నిర్మిస్తున్న పరంఫేవర్స్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి మునిసి పల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ నవోదయ కాలనీ లో 330 మీటర్ల పొడవుతో ఆధునిక నూతన టెక్నాలజీతో రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. పరంఫేవర్స్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ రోడ్డుపై వర్షం నీరు కూడా నిలబడదని, మొత్తం నీరు రోడ్డులో ఇంకిపోవడంతో సమీపా ప్రాంతాల్లో భూగర్భ జలాలు నిల్వ వుండేందుకు ఎక్కువ అవకాశం వుందన్నారు. ఈ నూతన టెక్నాలజీతో నిర్మి స్తున్న రోడ్డు వలన పూర్తి ప్రయోజనం కలిగితే, మరిన్ని పరం ఫేవర్స్ రహదారుల నిర్మాణాలు చేపడుతామన్నారు. నగరపా లక సంస్థ మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ సంజీవ్ కుమార్ కు ఆదేశాలు జారీ చేస్తూ మరో పది రోజుల్లోపు రోడ్డు పనులు పూర్తి చేయాలని కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు.

సారా విక్రేత అరెస్ట్..14 రోజులు రిమాండ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రమేష్ బాబు శు క్రవారం చెప్పారు.వివరాలలోకి వెళితే..మండలంలోని అగ్గిచ ేను పల్లికి చెందిన చిన్నబ్బ రెడ్డి(65) నాటు సారా తయారు చేసి అమ్ముతున్నారని సమాచారం రావడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనివద్ద ఉన్న 10 లీటర్ల నాటు సారా సీజ్ చేసినట్లు చెప్పారు.సారా విక్రేత ను పుత్తూరు కోర్టు కు తరలించగా న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించి నట్లు ఎస్సై చెప్పారు. సారా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డుకు అడ్డంగా అక్రమంగా నిర్మిస్తున్న

షెడ్డును తొలగించాలి

---- కలెక్టర్‌కు సీపీఐ వినతి ----

విశాలాంధ్ర - తిరుపతి అర్బన్ తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న నలభై అడుగుల రోడ్డును ఆర్సీపురం తాసిల్దార్ వెంకటేశ్వర్లు అక్రమంగా ఆక్రమించిన షెడ్డు తక్షణమే తొలగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. ఈరోజు సాయంత్రం 6 గంటలకు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణ గారికి సిపిఐ బృందం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి మురళి మాట్లాడుతూ అర్బన్ తాసిల్దార్ కార్యాలయం వెనుక వైపున అనేక ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాలయాలు ట్రైనింగ్ సెంటర్లు మరియు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న యూత్ హాస్టల్లో ఉన్నాయి కార్యాలయాలకు వెళ్లేందుకు అటు అధికార వాహనాలకు గాని బస్సులకు గాని సరైన రోడ్డు లేకపోవడంతో ప్రజలు చాలా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అందుకోసమే కలెక్టర్ తక్షణమే స్పందించి అక్రమంగా ఆక్రమించి నూతనంగా నిర్మిస్తున్న షెడ్డును తొలగించాలని కలెక్టర్ గారిని కోరారు. అలాగే తహసీల్దారు వెంకటేశ్వర్లు విధులు నిర్వహించకుండా ఇలా ఆక్రమణలకు పాల్పడుతూ షెడ్డు నిర్మించడం పై సమగ్రంగా విచారించి వెంకటేశ్వర్ల తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .సిపిఐ బృందంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, జల్లా విశ్వనాథ్, వి.ఉదయకుమార్, నగర కార్యవర్గ సభ్యులు ఎం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో కేంద్రమంత్రి ఎస్పీ సింగ్ భగెల్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ఎస్పీ సింగ్ భగెల్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి ఎస్పీసింగ్ భగెల్ మొదట కుటుంబ సభ్యులతో కలసి రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో వెంకట సుబ్బయ్య, తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, ఆర్యవైశ్య సంఘం నేత ఐతే మురళి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహం గా ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ ఆడిన కార్తీక్ రెడ్డి

--- కబడ్డీ ఆడిన దేవిక చౌదరి ---

విశాలాంధ్ర -బాలాయపల్లి : రాష్ట్ర ప్రభుత్వం యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర ' ఉత్సాహభరితంగా సాగుతోంది.మండలం లోని జయంపు లో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాయపల్లి లో వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి ఆధ్వర్యంలో ఉత్సాహం గా క్రీడలు ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా జయంపు లో వెందోటి కార్తీక్ రెడ్డి తనకిష్టమైన వాలీబాల్ ఆడి యువతను ఉత్సాహ పరిచారు. క్రీడల నిర్వహణ, క్రీడాకారుల అనుభవాలను ఆరా తీస్తూ ఆయన ముందుకు సాగారు. క్రీడాకారులకు కిట్లు అందజేశారు. బాలాయపల్లి లో క్రీడాకారులు ను ఉత్సాహపరుస్తూ రావి దేవికా చౌదరి కబడ్డీ ఆడారు.ఈ కార్యక్రమం లో మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పేదలు, కార్మికుల పక్షాన నిలబడే పత్రిక విశాలాంధ్ర

: అరవింద కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : పేదలు కార్మికులు రైతులు తదితర శ్రామిక వర్గ వైఫ్ నిలబడి సమస్యలను పరిష్కరించడంలో ముం దున్న పత్రిక విశాలాంధ్ర పత్రిక అని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ అరవింద కుమార్ రెడ్డి అన్నారు. రేణిగుంట మం డలం కరకంబాడి తిరుపతి రహదారిలో శ్రీరామ ఇంజనీరింగ్ కళా శాలలో అరవింద్ కుమార్ రెడ్డి శుక్రవారం విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మీడియా రంగం చాలా నిర్ణయాత్మక పరిస్థితుల్లో ఉందని అటువంటి గొప్ప స్థానంలో ఉన్న మీడియా ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలన్నారు ఈ క్రమంలో రాష్ట్రంలో పేదలు కార్మికుల పక్షాన నిలబడుతూ వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ వారి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్న విశాలాంధ్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఈసీఈ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీనివాసన్, పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.